

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

## పోలింగ్ పర్సన్ల రాండమైజేషన్ పూర్తి



**సిద్దిపేట, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో మొదటి విడత రాండమైజేషన్ విజయవంతంగా పూర్తిచేయబడిందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. బుధవారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల కోసం పోలింగ్ పర్సన్ల మొదటి విడత రాండమైజేషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో పూర్తి చేశారు.ప్రీసెండింగ్ ఆఫీసర్‌లకు 3084 మంది పోలింగ్ పర్సన్లను కేటాయిస్తూ, మొదటి విడత రాండమైజేషన్ విజయవంతంగా పూర్తిచేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రీసెండింగ్ ఆఫీసర్‌లు నిర్ణయించిన తేదీలలో మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయని తెలిపారు. జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ అధికారులు అందరూ ఒక టీమ్ లాగా సమన్వయంగా పనిచేయాలని సూచించారు.

## రిజర్వేషన్ల టెన్షన్ టెన్షన్



కొండాపూర్ జడ్పిటిసి రిజర్వేషన్ పై హై టెన్షన్

రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు.

రిజర్వేషన్లు అనుకూలంగా వస్తాయో రావో అని ఆవేదన.

సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న రిజర్వేషన్ లిస్ట్

# శరణ్య నవరాత్రి ఉత్సవాల్లో అన్నపూర్ణ దేవి దర్శనం



శరణ్య నవరాత్రి ఉత్సవాలు మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని దుర్గ భవాని ఆలయంలో ముత్యం గారి పోచయ్య కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు .మండల వ్యాప్తంగా ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా అమ్మవారు ప్రతిరోజూ తిరక్క అవతారాల్లో దర్శనం ఇస్తూ భక్తులను కటాక్షిస్తున్నారు. అందులో భాగంగా అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.అన్నపూర్ణ దేవి అన్నదాత, అక్షయపాత్ర స్వరూపిణిగా ప్రసిద్ధి చెందారు. భక్తులకు ఆకలి లేకుండా కడుపు నింపే తల్లి అన్నపూర్ణగా శాస్త్రాలు వర్ణిస్తున్నాయి.



# దౌమ్మాట లో ఉచిత వైద్య శిబిరం





**దౌల్తాబాద్ సెప్టెంబర్ 24:** ప్రజా జ్యోతి మండల పరిధిలోని దౌమ్మాట గ్రామంలో బుధవారం ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) ఆధ్వర్యంలో శీతాకాల శిబిరంలో భాగంగా ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్ఎస్ఎస్ నిర్వాకులు ఎం మంతా నాయక్, సంపత్ కుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు గత రెండు రోజులుగా జరుపుకుంటున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమం దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం శ్రీనివాస్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్యులు గ్రామస్తుల దంతాలను పరిశీలించి, అవసరమైన చికిత్సలు అందించారు. అలాగే, మౌఖిక ఆరోగ్య నిర్వహణ, దంత శుభ్రత, సుగంధమైన ఆహారం మరియు రొటీన్ చెక్అప్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో యువత, వృద్ధులు మరియు పిల్లలు పెద్ద సంఖ్యలో హాజరై, వ్యక్తిగత సమస్యలపై సలహాలు పొందారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలి అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇవ్వబడిన సేవల ద్వారా దంత ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందని, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించుకోవచ్చని అధికారులు తెలిపారు.

# సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ

**రాయపోల్ 24 ప్రజా జ్యోతి**దతెలంగాణ ఆచార సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ.బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో ప్రత్యేకమైన వేడుక. ప్రపంచంలోనే ఎక్కడ లేని సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది. ఏ దేవుడిని కలవాలన్న పువ్వులను ఉపయోగించి పూజలు చేస్తారు.కానీ పూలనే పూజిస్తూ తొమ్మిది రోజులు మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించే సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది.బుధవారం బతుకమ్మ పండగ సంబరాలలో నాలుగవరోజు నానేబియ్యం బతుకమ్మ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సంబరాలు గ్రామాలలో కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ప్రత్యేక పేరుతో బతుకమ్మను మహిళలు ఎంతో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మను పూజిస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై 9వ రోజు సద్దుల బతుకమ్మ వరకు బతుకమ్మ సంబరాలను కుటుంబ సభ్యులు, ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. బతుకమ్మను తంగేడు,



గునుగు, చామంతి పూలతోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా తీరొక్క పూవోలే తీసుకువచ్చి రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి తయారు చేశారు. బతుకమ్మలను గౌరీ మాతగా పూజిస్తూ బతుకమ్మ ఆట పూర్తయిన తర్వాత మహిళలతో పాటు కుటుంబ సభ్యులు అందరూ కలిసి గ్రామాలలోని చెరువులో నిమజ్జనం చేస్తారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన చల్ గల్ విద్యార్థిని

**జగిత్యాల :** నిజామాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు చల్ గల్ జడ్పి హైస్కూల్ విద్యార్థిని శిరిన్ మిత్ర ఎంపికైందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతాదేవి తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటన లో ఈ నెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ టోర్నీ కి చల్ గల్ జడ్పి స్కూల్ విద్యార్థిని శిరిన్ మిత్ర ఎంపికైందని, ఈ టోర్నీ లో తన ప్రతిభ ను కనబరుస్తుందని హెచ్. ఎం. ఆశాభావం వ్యక్తం చేశారు. టోర్నీ కి ఎంపికైన విద్యార్థిని శిరీన్ ను హెచ్. ఎం. తోపాటు పి. డి. వెంకట లక్ష్మి, ఆ పాఠశాల చైర్మన్ నీరటి సుకన్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**కోరుట్ల :** ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని వైద్యాధికారి ని డాక్టర్ స్వాతి లక్ష్మణ్ తెలిపారు.బుధవారం అల్లమయ్యగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి సశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన వైద్య శిబిరంలో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే తమ యొక్క కుటుంబం అంతా ఆరోగ్యవంతంగా ఉంటుందని

## దసరా బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజల కోరిక మేరకు ట్రాఫిక్ ఆంక్షలు

**సిద్దిపేట :** సిద్దిపేట పట్టణంలో సుభాష్ రోడ్డు, పుష్పాంజలి ఎక్స్ రోడ్, ఓల్డ్ మార్కెట్ మాంగల్య షాపింగ్ మాల్ రోడ్లలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరిగింది సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు.మెయిన్ రోడ్ నుండి సుభాష్ రోడ్డు వెళ్లే వాహనదారులు మోటార్ సైకిల్ పై మాత్రమే వెళ్లాలి ఆటోలలో కార్లలో వెళ్లడానికి వీల్లేదు.పుష్పాంజలి ఎక్స్ రోడ్ నుండి సుభాష్ రోడ్డుకు వచ్చే వాహనదారులు మోటార్ సైకిల్ పై మాత్రమే రావాలి.మార్కెట్ నుండి మాంగళ్య షాపింగ్ వరకు మోటర్ సైకిల్ పై వెళ్ళాలి అటువైపు నాలుగు చక్రాల వాహనాలు ఆటోలను అనుమతించడం లేదు.సంతోష్ మాత టెంపుల్ నుండి ప్రజలు మోటార్ సైకిల్ పై మాత్రమే రావాలి. బురుజు నుండి సుభాష్ రోడ్డు వల్లే ప్రజలు మోటార్ సైకిల్ పై మాత్రమే వెళ్లాలి, రెండు వైపులా నాలుగు చక్రాల వాహనాలను ఆటోలను అనుమతించడం లేదు, ట్రాన్స్పోర్ట్ వాహనాలు ఉదయం 10 గంటల లోపు ట్రాన్స్పోర్ట్ లో సామాను దించి బయటకు వెళ్ళిపోవాలి, లేనిపక్షంలో మరియు రాత్రి 8 గంటల తర్వాత ట్రాన్స్పోర్ట్ వాహనాలు వెళ్లి ట్రాన్స్పోర్ట్ లో సామాను దించవచ్చు.వాహనదారులు ప్రజలు పండుగ రోజులలో పోలీస్ శాఖకు సహకరించాలని ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని తెలిపారు.

## పోలింగ్ పర్సన్ల రాండమైజేషన్ పూర్తి



**సిద్దిపేట, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో మొదటి విడత రాండమైజేషన్ విజయవంతంగా పూర్తిచేయబడిందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. బుధవారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల కోసం పోలింగ్ పర్సన్ల మొదటి విడత రాండమైజేషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో పూర్తి చేశారు.ప్రీసెండింగ్ ఆఫీసర్లకు 3084 మంది పోలింగ్ పర్సన్లను కేటాయిస్తూ, మొదటి విడత రాండమైజేషన్ విజయవంతంగా పూర్తిచేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రీసెండింగ్ ఆఫీసర్లు నిర్ణయించిన తేదీలలో మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయని తెలిపారు. జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ అధికారులు అందరూ ఒక టీమ్ లాగా సమన్వయంగా పనిచేయాలని సూచించారు.

## ఉయ్యాలో ... ఉయ్యాలో ...

**-ఘనంగా బతుకమ్మ సంబరాలు**



**సిద్దిపేట, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో ఇష్టంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సంబరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బీఆర్ ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, మహిళా కౌన్సిలర్స్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని లయ బద్దంగా పాటలు పాడుతూ సంతోషంగా జరుపుకున్నారు.

## బోగస్ కిక్ బాక్సింగ్ సంఘాలతో జాగ్రత్త

**కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలి**

**తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ :** కిక్ బాక్సింగ్ పేరిటనకిలీ సంఘాలు ఇచ్చే బోగస్ సర్టిఫికెట్లు తో క్రీడాకారులకు నష్టం కలిగించవద్దని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.ఈరోజు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం మహిపాల్ కోశాధికారి పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు ఇచ్చిన ఏకైక సంఘం అని, జాతీయ కిక్ బాక్సింగ్ సంస్థ వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ను యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం గుర్తించిందని తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో అన్ని అధికారిక గుర్తింపులు ఉన్న ఏకైక సంస్థ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ 2017లో స్థాపించబడి అప్పటినుండి దాని

# రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు కు పటాన్ చెరు వేదిక

అక్టోబర్ 16, 17, 18 తేదీలలో వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడలు..

మూడు రోజులపాటు పటాన్ చెరు లో క్రీడా సంబరాలు..

/ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** మరో మారు రాష్ట్ర స్థాయి క్రీడలకు పటాన్ చెరు కేంద్రంగా నిలవబోతోంది. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలను పటాన్ చెరు కేంద్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించేందుకు పటాన్ చెరు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు సమ్మతించినట్లు ఆయన తెలిపారు. అండర్ 17 బాలుర వాలీబాల్, అండర్ 14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలను అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారులతో పాటు వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. వీరందరికి మూడు రోజులపాటు భోజనం, వసతి, బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లను సైతం సొంత నిధులతో జాతీయస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

# మనోహరాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన చేసిన ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి...

-కార్యాలయ సిబ్బందితో సమావేశం



**మనోహరాబాద్, సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి )** తూప్రాన్ ఆర్.డి.ఓ జయచంద్రారెడ్డి మనోహరాబాద్ మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం,సందర్శించారు. కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో సాదాబైనామా అసైన్డ్ భూములు భూదాన్ భూములు నిషేధిత భూములు,భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులపై కార్య చరణ గురించి జి పి ఓ లకు సంబంధిత సిబ్బందికి అవగాహన కల్పించారు.సాదాబైనమాల దరఖాస్తులు మరియు అసైన్డ్ భూముల కొరకు 2 కమిటీలు వేసి దరఖాస్తుదారుని భూమికి సర్వేయర్ ద్వారా జి ఐ ఎస్ జే క్రోతల్ సర్వేయర్,మ్యాప్ ను ప్రిపేర్ చేయాలని చెప్పారు, అలాగే మండల గిర్దవార్ పొజిషన్ నివేదిక కూడా తయారు చేయాలని సూచించారు. అలాగే భూ భారతి పోర్టల్ లో ప్రతి సాధబైనామా దరఖాస్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. భూదాన్ భూములను గుర్తించి మండల సర్వేయర్ ద్వారా మ్యాప్ ను ప్రిపేర్ చేయాలని ఆదేశించారు.నిషేధిత భూములకు సంబంధించిన 5 నివేదికలు తయారు చేయాలన్నారు,తయారు చేసిన నివేదికలు మరి ఒకసారి సరి చూసుకోవాలన్నారు, వ్యవసాయేతర భూములకు సంబంధించిన వివరాలు సబ్ - రిజిస్ట్రార్ నుండి వచ్చిన నిషేధిత భూములను కూడా పరిశీలించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు ఎప్పటికప్పుడు ఎంక్వయిరీ చేసి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు 2 రోజులలో కంప్లీట్ చేయాలన్నారు. కళ్యాణలక్ష్మి షాదిముబారక్ దరఖాస్తులు విచారించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. అలాగే మీసేవలో వచ్చే దరఖాస్తులు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని ఈ సమావేశంలో తహసీల్దార్ ఆంజనేయులు, సర్వేయర్, కార్యాలయ సిబ్బంది మరియు లు హాజరయ్యారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతుకు సన్మానం




**అందోలు, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి):** జోగిపేట లయన్స్ క్లబ్ నుంచి ఎంపికైన అందోలు మండలం దానం పల్లికి చెందిన ఆదర్శ రైతు దేవ భక్తుని నాగభూషణంను సత్కరించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆదర్శ రైతు మహోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బోధన్ లోని కమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఎల్ సి ఓ ఐ చైర్మన్ డాక్టర్ జి. బాబురావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ అమరనాథ్ రావు, ప్రోగ్రాం చైర్మెన్ శివన్నారాయణ లు ఆదర్శ రైతులను శాలువా, మెమోంటో, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఏరియా కోఆర్డినేటర్ ఆకుల రాంబాబు, క్లబ్బు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. రవి శేఖర్ రెడ్డి, జి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్క పెంచిన వ్యక్తి పై కేసు నమోదు

:- సీఐ. వెంకట్ రెడ్డి.



**కల్హే ర్. 24.సెప్టెంబర్. ట్రప్రజా జ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం లోని దేవునిపల్లి గ్రామం కు చెందిన వ్యక్తి చిన్న నేమిల మల్లేశం తండ్రి సంగయ్య ,:25 సంవత్సరాలు ఇతను తన ఇంటి కాంపౌండ్ వాల్ లోపల ఎవరూ గుర్తు పట్టకుండా గంజాయి మొక్కను పెంచుతున్నాడు అని తెలియడం తో ఎస్. ఐ. మధుసూదన్ రెడ్డి సిబ్బంది వెళ్లి తనికి చేయగా ఒక గంజాయి మొక్క దొరికింది. వెంటనే దానిని సీజ్ చేసి చేయడం జరిగింది ఇట్టి విషయం తెలిసిన సి ఐ కంగ్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రెడ్డి వచ్చి సంఘటన స్థలం ను పరిశీలించినారు . వ్యవసాయ శాఖ అధికారులు కూడా సంబంధిత గంజాయి మొక్క పరిశీలించడానికి ఉన్నారు కావున ఎవరైనా ఎక్కడైనా ఒక్క మొక్క నైన పెంచినా వారిపై కేసు నమోదు జైల్ కు పంపించడం జరుగుతుంది అ మరియు మండల పరిధి లోని ప్రజలు ఇట్టి విషయం ను గమనించి ఎవరు కూడా గంజాయి మొక్కల ను పెంచరాదు అని ఒకవేళ అలా పెంచితే గవర్నమెంట్ పథకాలు అర్హత కోల్పోవడం జరుగుతుందని సి ఐ తెలిపడం జరిగింది

## ప్రతి మహిళకు చట్టాల గురుంచి అవగాహన అవసరం

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి బి. సౌజన్య



**సంగారెడ్డి , సెప్టెంబర్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లాలోని స్టేట్ బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లో, జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి బి. సౌజన్య శిక్షణ పొందుతున్న టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ విద్యార్థినులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టం, గృహ నిర్బంధం, చట్టం, భార్యాభర్తల మధ్య కలహాలు వంటి అంశాలపై వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయడం ఎంత ముఖ్యమో చెప్పారు. రోజురోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు."ఉచిత న్యాయ సహాయం పొందేందుకు మేము మీ వెన్నంటే ఉంటాము" అని హామీ ఇచ్చారు. మహిళల హక్కులను రక్షించే వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం డైరెక్టర్ శ్రీ ఎం. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.

# విద్యార్థులు క్రమశిక్షణతో, విద్యనభ్యసించాలి.

అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి

**అల్లాదుర్గం సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, సిఐ రేణుక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విద్య ఉద్యోగాన్ని అందించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుస్తుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సెకండ్ ఇయర్ విద్యార్థులు ,ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్ డే పార్టీ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం వైపు చేరుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ లో క్రమశిక్షణతో కూడిన చదువును అలవర్చుకోవాలని, మంచి నడవడి తో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్, మాజీ జెడ్పిటిసి మమతా



బ్రహ్మం, మాజీ సర్పంచ్ రాణి నర్సింలు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పవిత్ర నాగరాజు, కళాశాల అధ్యాపకులు తుకారం, రవికుమార్ ,రవీందర్, శ్యామ్ రావు, నర్సింహారెడ్డి, శివకుమార్, స్రవంతి, శంకర్, ప్రవీణ్ కుమార్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు!

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.

జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి.

**శివ్వంపేట ప్రజా జ్యోతి సెప్టెంబర్ 24:** శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బండారి గంగాధర్, శివ్వంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వంజరి



కొండలు శివ్వంపేట్ మండల నాయకులు మన్నే శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, నరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# నానబెట్టిన బియ్యం బతుకమ్మ
# ఆహ్లాదకర వాతావరణంలో బతుకమ్మ సంబరాలు





**సంగారెడ్డి , సెప్టెంబర్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల గీతాలు, గౌరమ్మ పూజలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని , ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా, ఐకమత్యంతో జరుపుకోవాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి అన్నారు . నానబెట్టిన బియ్యం బతుకమ్మ పండుగను సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి మాట్లాడుతూ ు- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ,జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా ఉద్యోగులు సంక్షేమ శాఖల సిబ్బంది రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఉంచి, ఆడి, పాడి ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా, ఆహ్లాదకర వాతావరణంలో నానబెట్టిన బియ్యం బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం జరిగిందన్నారు . తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బతుకమ్మ పండుగ పెద్దల అమావాస్య తరువాతి రోజు నుంచి ప్రారంభమై తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతుందన్నారు . పల్లెలు పట్టణాల్లో ఎక్కడ చూసినా తెలంగాణా సాంస్కృతిక పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు సృష్టిస్తుంది. ఈ వేడుకలలో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి, ఈ డిఎస్సీ కార్పొరేషన్ రామాచారి, ఇతర సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు,చిల్డ్రన్స్ హోమ్ పిల్లలు ,మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడ్పల్. కల్హేర్. కృష్ణపూర్ పరిసరాల అడవిలో చిరుత సంచరిస్తున్నది జాగ్రత్తా!

ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి




**కల్హేర్. 24.సెప్టెంబర్. టప్రజాజ్యోతిఊ** సంగారెడ్డి మండల కేంద్రమైన కల్హేర్. నాగాదర్. కృష్ణాపూర్ కడ్పల్ అడవిలో చిరుత సంచరిస్తున్నాయి ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, అడివి చుట్టూ ఉన్న గ్రామాలు కడ్పల్, ఖజాపూర్, సంజీవనరావుపేట, నాగధర్, మీటలకుంట తండా, కృష్ణాపూర్,ఖానాపూర్ (కే), బీబీపేట్ గ్రామాల ప్రజలు రాత్రి పూట జాగ్రత్తగా ఉండాలి, పశు వులను,మేకలు, గొర్రెలు పొలాల వద్ద ఉంచవద్దు, రాత్రి పూట ఒంటరిగా బయటకు వెళ్ళవద్దు, గత కొన్ని రోజుల నుండి రాత్రి పూట లేగ దూడలను తినేస్తున్నాయి జాగ్రత్తగా ఉండాలి అని హెచ్చరిస్తున్నాం

## ఉత్తమ ఆదర్శ రైతు అవార్డ్ అందుకున్న షేక్ మదర్.




**అల్లాదుర్గం సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారిచే బుధవారం ఉత్తమ ఆదర్శ రైతు అవార్డును అల్లాదుర్గం గ్రామానికి చెందిన షేక్ మదర్ అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందుకున్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ రైతు సన్మాన సభ నిజాంబాద్ జిల్లా బోధనలో జరిగింది. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వారు అల్లాదుర్గం మండలం నుండి ఉత్తమ ఆదర్శ రైతు గా షేక్ మదర్ ను ఎంపిక చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఎస్సై మొయినోద్దీన్



**కొల్చారం( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 24:** దసరా శరనవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని కొల్చారం శివాలయం వద్ద దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాతను బుధవారం కొల్చారం ఎస్ ఐ మహ్మద్ మోహినోద్దీన్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చౌరిగారి భాస్కర్, కిట్టు, సిద్దిరాములు, సంతోష్,నాగరాజు, పాల్గొన్నారు.

# 3వ రోజు గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**అందోలు, సెప్టెంబర్24, (ప్రజా జ్యోతి):** అందోలు మండలం లోని కన్సాన్ పల్లి గ్రామంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా దుర్గా మాత ఆలయంలో కొలువైన అమ్మవారు మూడవరోజు గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆశం రవి-లక్ష్మి దంపతులు బుధవారం పూజలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. పూజారి ఆనంద్ శర్మ రవి-లక్ష్మి దంపతులుచే అభిషేకం, గణపతి పూజ, కుంకుమార్చన జరిపించారు. అనంతరం గాయత్రీ దేవి అవతార విశిష్టతను పూజారి ఆనంద్ శర్మ వివరించగా భక్తులు శ్రద్ధగా ఆలకించారు. భారీగా తరలివచ్చిన భక్తజనులతో ఆలయం ప్రాంగణం లో సందడి నెలకొంది. పూజానంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సమావేశమై నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే ప్రముఖ ఘట్టాలైన ల తేదీలను పూజారి ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో నిర్ణయించారు. శనివారం(27-09-25) సాయంత్రం కుంకుమార్చన, మంగళవారం(30-09-25) అన్నదానం, బుధవారం(01-10-25) ఆయుధ పూజ, శుక్రవారం(03-10-25) ఉదయం ఉద్వాసన సాయంత్రం నిమర్జనం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రత్యేక లక్కీ డ్రా.. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అలంకరించిన 02 చీరలను లక్కీ డ్రాలో ఉంచనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. లక్కీ డ్రా లో పాల్గొనదలచిన భక్తులు రూ. 100 చెల్లించి తమ పేరున కూపన్ రాయించుకుని ఆలయం వద్ద ఉంచిన ప్రత్యేక డ్రా బాక్స్ లో వేయాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గ్రామంలో జరిగే ఊరేగింపు సమయంలో ఈ లక్కీ డ్రా తీసి గెలుపొందిన ఇద్దరి అదృష్టవంతుల పేర్లను ప్రకటించి, అమ్మవారి చీరలను అందజేస్తామని ప్రకటించారు.




# వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రులు

అన్నపూర్ణ దేవి గా పూజ లందుకున్న దుర్గామాత

**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 23 :** కొల్చారం మండల వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రంగు రంగులు గా మండపాలలో విద్యుత్తు దీపాల అలంకరణల మధ్య అమ్మవారు మూడవ రోజు బుధవారం అన్నపూర్ణ దేవి రూపంలో విశేష పూజలు అందుకుని. భక్తులకు దర్శనం ఇచ్చారు. మండల కేంద్రం శివాలయం అవరణలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారికి మూడవ రోజు పెద్దాపురం లక్ష్మి అశోక్ దంపతులు వేద పండితులు కోలా చల శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య వైబవంగా పూజ నిర్వహించారు. మాల ధారణ చేసిన భక్తులకు ముత్యం రఘు ఆధ్వర్యంలో నవరాత్రులు అన్నదానం అల్పాహారం అందిస్తున్నారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జూలకంటి సంగమేశ్వర్,అధ్యక్షులు గంగసాని రాజిరెడ్డి, చౌరి గారి చిన్న రాములు, పట్లూరి నర్సింలు,నింగోళ్ల చెన్నయ్య, బొజ్జ వెంకటరమణ, భాస్కర్, ఆకుల సిద్ధిరాములు, కుమ్మరి నాగరాజు, అశోక్ గౌడ్,మనోహర్, శివకుమార్ గౌడ్, రామకృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, తమ్మలి సంతోష్, దేవన్నగారి ప్రశాంత్, ఎండుగుల కృష్ణ, పెద్దాపురం రమేష్, సత్యం, అశోక్, సంజీవ్ రావు, అఖిల్, రామానుజం, దశరథం, సాకేత్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# అప్పాజీ పల్లిలో దుర్గామాత వద్ద అన్నదాన వితరణ



**కొల్చారం( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 24 :** కొల్చారం మండలం అప్పాజీ పల్లి గ్రామం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బురుజు గడ్డపై ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షులు అప్పాజీ పల్లి మాజీ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు వేద పండితులు కోలాచల రాజు శర్మ మంత్రో చరణల మధ్య చలం సంధ్య మహేష్, భాగ్యలక్ష్మి యాదగిరి లు అమ్మ వారికీ ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలోనాయిని వెంక గౌడ్ ధనరాజ్ సదల్ తిరుపతి వీరేశం అశోక్ (స్వాములు రాజు కృష్ణా )వేణు శరత్ దుర్గపతి,బిక్షపతి ,శ్రీనివాస్, రాకేష్ ,మనోహర్, సురేందర్ ఏగొండ యాదగిరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 50శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు....

మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ....



**.పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి గాను మండలానికి 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందుకునేందుకు చిన్న సన్న కారు రైతులు అర్హులని, అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు. సబ్మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకాని జేషన్ కింద బ్యాటరీ స్ప్రేయర్లు, కల్టివేటర్స్, పవర్ టిల్లర్స్, రోటవేటర్స్, పవర్ విడర్స్, లాంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయని సీడ్ కం ఫర్టిలైజర్స్ డీలర్లు కొరకు అవసరమున్న రైతులు అప్లికేషన్ ఫామ్ తో సహా పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ అప్లికేషన్ ఫారం నింపి మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి అప్లికేషన్ ఫారం ఇవ్వాలని మండల రైతులకు తెలిపారు. ఏమైనా సందేహాలు ఉన్నచో మండల వ్యవసాయ అధికారులకు సంప్రదించాలని సూచించారు.....

# రాయితీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు

**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 24** రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు రాయితీపై అందజేస్తున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారులు ఝాన్సీ, మసీద్ అలీ బుధవారం తెలిపారు. వెల్దుర్తి మండలంలోని పనిముట్ల వివరాలు.. పవర్న్యాప్ సాక్స్స్ప్రేయర్ జనరల్ 17, ఎస్సీ 4, ఎస్టీ 1, బ్యాటరీ, మ్యానువల్ ఆపరేటెడ్ స్ప్రేయర్ జనరల్ 85 , ఎస్సీ 9, ఎస్టీ 5, రొటవేటర్ జనరల్ 2, ఎస్సీ 1,సీడ్కం ఫర్టిలైజర్ డ్రిల్ జనరల్ 1,డిస్కొహెరో, కల్టివేటర్, ఎంబిప్లస్, తేజ్ జనరల్ 6, ఎస్సీ 1, ఫండ్ ఫార్మర్ నాన్పీటీవో జనరల్ 1, ఫండ్ ఫార్మర్ పీటీవో ఎస్టీ -1,పవర్ వీడర్ జనరల్- 1,బ్రెష్కట్టర్ జనరల్ 1, ఎస్సీ 1,పవర్ టిల్లర్ జనరల్ -1, స్ట్రాబెలర్ జనరల్ 1, ఉన్నట్లు తెలిపారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తు ఫారంపాటు పట్టాదార్ పాస్పుస్తకం, ఆధార్కార్డు బ్యాంక్ ఖాతా జతచేసి ఆగస్టు 29వ తేదీ వరకు మండల వ్యవసాయశాఖ విస్తరణ అధికారులకు అందజేయాలని కోరారు. పూర్తి వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 24 :** కొల్చారం మండలంలోని వై మందాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురికి వివిధ కారణాలతో ఆసుపత్రి పాలైన బాధితులకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి 141000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను బుధవారం బాధితులకు అందించారు. ఎమ్మెల్యే బాధితులకు అండగా ఉండి చెక్కులు అందించినందుకు బాధితులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామా గౌడ్ వై మందాపూర్ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మల్ల గౌడ్, రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో రిజర్వేషన్ల టెన్షన్ టెన్షన్

కొండాపూర్ జడ్పిటిసి రిజర్వేషన్ పై హై టెన్షన్
రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు.
రిజర్వేషన్లు అనుకూలంగా వస్తాయో రావో అని ఆవేదన.
సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న రిజర్వేషన్ లిస్ట్

| | | | |
|---|---|---|---|
| 1 | Kondapur | Aliabad | SC |
| 2 | Kondapur | Ananthasagar | SC |
| 3 | Kondapur | Ch Goplaram (Kurd) | UR |
| 4 | Kondapur | Ch Konapur | BC |
| 5 | Kondapur | Dobbakunta | ST |
| 6 | Kondapur | Gangaram | BC |
| 7 | Kondapur | Garakurthi | BC |
| 8 | Kondapur | Girmapur | UR |
| 9 | Kondapur | Gollapalle | BC |
| 10 | Kondapur | Gunthapalle | BC |
| 11 | Kondapur | Haridaspur | ST |
| 12 | Kondapur | Kondapur | UR |
| 13 | Kondapur | Machepalle | UR |
| 14 | Kondapur | Malkapur | SC |
| 15 | Kondapur | Mallepalle | BC |
| 16 | Kondapur | Mansanipalle | BC |
| 17 | Kondapur | Marepalle | SC |
| 18 | Kondapur | Mohammadapur | BC |
| 19 | Kondapur | Munidevunipalle | SC |
| 20 | Kondapur | Saidapur | UR |
| 21 | Kondapur | Shivannagudem | UR |
| 22 | Kondapur | Terpole | UR |
| 23 | Kondapur | Thammalibai Thanda | ST |
| 24 | Kondapur | Togurpalle | BC |



**కొండాపూర్ (ప్రజా జ్యోతి** రానున్న పంచాయితీ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తమకు అనుకూలంగా రిజర్వేషన్లు వస్తాయో లేవో అని బుధవారం హై టెన్షన్లో ఉన్నారు. అధికారికంగా రిజర్వేషన్ల లిస్టు రాకముందే అనధికారికంగా ఓ లిస్టు సోషల్ మీడియాలో చెక్క ఓ లిస్టు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే రిజర్వేషన్ లిస్ట్ నిజమా? అబద్దమా? అనే ఆలోచనలు అనే ఆలోచన, లో అభ్యర్థులు ఉన్నారు. కొండాపూర్ మండల్ జడ్పిటిసి సోషల్ మీడియాలో ఎస్సీ రావడంతో అనంతసాగర్, గుంతపల్లి, కొండాపూర్,మల్లేపల్లి,గొల్లపల్లి, పోటీ చేసే అభ్యర్థులు ఆలోచనలో ఉన్నారు. అధికారికంగా రిజర్వేషన్ల లిస్ట్ వచ్చేవరకు అందరూ వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎంపీడీవో వివరణ సోషల్ మీడియాలో వచ్చిన రిజర్వేషన్ల లిస్ట్ మేము అధికారికంగా పంపలేము. ఎవరికి వాళ్లు వాట్సాప్ లో పోస్టులు చేస్తున్నారు. రిజర్వేషన్లు రాగానే పత్రిక సమావేశం ఏర్పాటు చేసి రిజర్వేషన్ల లిస్ట్ విడుదల చేస్తామన్నారు.ి

# ఇందూర్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బుధవారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పై అంతర్గత పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బెనర్జీ, మాట్లాడుతూ.. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది దేశం ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు ఒక వేదికను అందించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన దేశవ్యాప్త కార్యక్రమం అన్నారు. సాఫ్ట్వేర్ ఎడిషన్ లో భాగంగా వివిధ సవాళ్ల కోసం సాఫ్ట్వేర్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుందన్నారు. ముందుగా కళాశాల స్థాయిలో ప్రదర్శన ఇవ్వాల్సి ఉంటుందని దీని దృష్ట్యా కళాశాలలో అంతర్గత పోటీలు నిర్వహించామన్నారు.ఇందులో 12 జట్లు పాల్గొన్నాయని వీరందరూ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ నిర్దేశించిన వివిధ అంశాల సమస్యలకు పరిష్కారాలను సూచిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమం అందరూ



ఉపయోగించుకోవాలని, తద్వారా వారి మేధా సంపత్తి పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బెనర్జీ, కార్యక్రమ సమన్వయకర్త డా. పరశు రాములు, భాగ్యరెడ్డి, నూరుద్దీన్ బాబా, బొడ్డు రఘు పి ఆర్ ఓ, హెచ్వోడీస్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వారీగా పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి.

దుబ్బాక ఏ డి ఏ కాంపాటి మల్లయ్య

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 24:** ప్రజా జ్యోతి రైతుల వారిగా పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని దుబ్బాక ఏడియే మల్లయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిరుమల పూర్ గ్రామంలో వర్షాకాలంలో సాగుచేసిన పంటలను పరిశీలించి వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ ప్రకారంగా రైతులు ఏ పంటలు వేశారు అనే వివరాలను తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. దీని ద్వారా పంటలు విక్రయించే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని సూచించారు. పంటల వివరాల నమోదులో రైతులు ఏ ఈ ఓ లుకు సహకరించి సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి



సాయి కిరణ్ ,ఏఈఓలు సంతోష్ కుమార్, సునంద ,పలువురు రైతుల తదితరులు పాల్గొన్నారు.


## కొండాపూర్ లో రిజర్వేషన్ల టెన్షన్ టెన్షన్

కొండాపూర్ జడ్పిటిసి రిజర్వేషన్ పై హై టెన్షన్
రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు.
రిజర్వేషన్లు అనుకూలంగా వస్తాయో రావో అని ఆవేదన.
సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న రిజర్వేషన్ లిస్ట్






**కొండాపూర్ (ప్రజా జ్యోతి** రానున్న పంచాయితీ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తమకు అనుకూలంగా రిజర్వేషన్లు వస్తాయో లేవో అని బుధవారం హై టెన్షన్లో ఉన్నారు. అధికారికంగా రిజర్వేషన్ల లిస్టు రాకముందే అనధికారికంగా ఓ లిస్టు సోషల్ మీడియాలో చెక్క ఓ లిస్టు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే రిజర్వేషన్ లిస్ట్ నిజమా? అబద్దమా? అనే ఆలోచనలు అనే ఆలోచన, లో అభ్యర్థులు ఉన్నారు. కొండాపూర్ మండల్ జడ్పిటిసి సోషల్ మీడియాలో ఎస్సీ రావడంతో అనంతసాగర్, గుంతపల్లి, కొండాపూర్,మల్లేపల్లి,గొల్లపల్లి, పోటీ చేసే అభ్యర్థులు ఆలోచనలో ఉన్నారు. అధికారికంగా రిజర్వేషన్ల లిస్ట్ వచ్చేవరకు అందరూ వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎంపీడీవో వివరణ సోషల్ మీడియాలో వచ్చిన రిజర్వేషన్ల లిస్ట్ మేము అధికారికంగా పంపలేము. ఎవరికి వాళ్లు వాట్సాప్ లో పోస్టులు చేస్తున్నారు. రిజర్వేషన్లు రాగానే పత్రిక సమావేశం ఏర్పాటు చేసి రిజర్వేషన్ల లిస్ట్ విడుదల చేస్తామన్నారు.


## తొగుట మాజీ ఎంపీటీసీ యాదయ్య అనారోగ్యంతో మృతి

మాజీ ఎంపిటిసి మృతికి సంతాపంగా షాపులు మూసివేసి బంద్ పాటించిన వ్యాపారస్తులు



**తొగుట సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** తొగుట మాజీ ఎంపీటీసీ బ్రమండ్లా యాదయ్య అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మరణించారు. యాదయ్య మృతికి సంతాపంగా మండల కేంద్రంలో వ్యాపారస్తులు తన దుకాణాలు మూసివేసి స్వచ్ఛంద బంద్ పాటించారు. అనంతరం ఆయన పోటోకు నివాలులు అర్పించి యాదయ్య ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. తొగుట గ్రామ ఎంపీటీసీ గా బ్రమండ్లా యాదయ్య 2001–2006 గ్రామానికి సేవలు అందించి గ్రామానికి సేవలు అందించారని మండల నాయకులు, గ్రామస్థులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొగుట తాజా మాజీ సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బాల్ రాజు, మ్యకల రమేష్, దుకాణ సముదాయ యజమానులు రాజు, కృష్ణ, నర్సిములు, భరత్, భాను, స్వామి పలువురు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం

**- చెల్లాపూర్ వార్డుకు 50 లక్షలు మంజూరు**
**- సి ఎం రేవంత్ రెడ్డి ,మంత్రి వివేక్, ఇంఛార్జి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**
**- దుబ్బాక మున్సిపల్ ఉపాధ్యక్షులు డిపి రాములు**



**దుబ్బాక ప్రతినిధి సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి )** ఎన్నో రోజుల నుండి దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోకపోవడం అందరికీ తెలిసిన విషయమే, గతంలో దుబ్బాక మున్సిపాలిటీకి నిధులు వస్తే పక్కదారిన పట్టించిన నాయకుల గురించి కూడా మనందరికీ తెలుసు, నేడు ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన ఓడిన అభివృద్ధి చేసి చూపిస్తా అన్న గొప్ప నాయకుడు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అని, దుబ్బాక మున్సిపల్ ఉపాధ్యక్షులు డిపి రాములు అన్నారు. దుబ్బాక మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలు మంజూరు కాగా అందులో నుండి చెల్లాపూర్ వార్డుకు 50 లక్షల రూపాయలు వివిధ పనులకు కేటాయించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. బుధవారం రోజున చెల్లాపూర్ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు వార్డు సభ్యులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాల నుండి దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోకపోవడం చాలా బాధాకరమని, గత ప్రభుత్వం దుబ్బాక మున్సిపాలిటీ నిధులు మంజూరు చేస్తే కొంతమంది నాయకులు వాటిని వేరే నియోజకవర్గానికి తరలించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దుబ్బాక మున్సిపాలిటీకి 20 కోట్లు మంజూరు చేసి , వెంటనే ఎలక్షన్ కోడ్ వేసి దుబ్బాక అభివృద్ధిని అడ్డుకుంది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. కానీ నేడు దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చేసి చూపిస్తా అని మాట ఇచ్చిన గొప్ప నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అని ,ఇచ్చిన మాట ప్రకారం దుబ్బాక మున్సిపాలిటీ 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. వాటిలో నుండి నేడు చెల్లాపూర్ వార్డుకు 50 లక్షల రూపాయలు నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేసినందుకు వార్డు ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమ్మన జీవన్ రెడ్డి , ఇందిరమ్మ కమిటీ సభ్యులు వరలక్ష్మి, ఎల్లవ్వ , అక్కల శ్రీనివాస్ గౌడ్, దావ చంద్రయ్య , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యాధరి క్షేత్ర మహత్యం అద్భుతం



పర్వదినాల్లో దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం కంచి స్వామి ఆశీస్సులు, కంచి పీఠం ఆధ్వర్యంలో చక్కటి నిర్వహణ వేద మంత్రాలు మధ్య శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు తెలంగాణ రాష్ట్రానికి వర్గల్ క్షేత్రం ఆశీర్వాదం శరవేగంగా శ్రీ విద్యాధరి ఆలయం అభివృద్ధి చెందాలని ఆకాంక్ష అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులతో చక్కటి విద్యావంతులు కావాలి జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర మహత్యం గొప్పదని, ఈ పర్వదినాల్లో అమ్మవారిని దర్శించుకోవాలనే సంకల్పం నెరవేరిందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ విద్యాధరి ఆలయాన్ని దర్శించుకుని ఆమె శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో పేద పండితులు కవితను శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం కాగా, కంచి స్వామి ఆశీస్సులు కంచి పీఠం ఆధ్వర్యంలో చక్కటి నిర్వహణ ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా పేద పండితులు పూజాది కార్యక్రమాలు కార్యక్రమాలు చేయడం సంతృప్తి కలిగించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వర్గల్ క్షేత్రం ఆశీర్వాదం కాగా, దేశంలోనే ఉన్నత పుణ్యక్షేత్రంగా ఎదగాలని ఆమె అన్నారు. అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులతో ఆలయాన్ని దర్శించిన చిన్నారులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కాగా మొదటగా ఆమెను క్షేత్ర నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. లీగల్ సెల్ నేత, జాగృతి రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.

## సమతుల ఆహారంతో ఆరోగ్యం

**అంగన్వాడి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు**



**నంగునూరు సెప్టెంబర్ 24** ప్రజా జ్యోతి మహిళలు సరైన సమతుల ఆహారం తీసుకోవాలని అంగన్వాడి (పర్యవేక్షకురాలు) సూపర్వైజర్ రజిత సూచించారు. పోషణ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం నంగునూరు లోని అంగన్వాడి సెంటర్ 1 లో పోషకాహార సదస్సు నిర్వహించారు. బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ తోట పద్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, తల్లులకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పర్యవేక్షకురాలు రజిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, క్యారెట్, బీట్రూట్, మొలకెత్తిన విత్తనాలు, పాలు ఆహారంలో భాగం చేసుకోవాలని చెప్పారు. చిరు ధాన్యాలను తీసుకుంటే మంచిదని తెలిపారు. తరచూ కోడిగుడ్లు, మాంస, చేపలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నిమ్మకాయలో సీ విటమిన్ పుష్కలంగా ఉంటుందన్నారు. బెల్లంలో ఐరన్ లభిస్తుందని చెప్పారు. కిశోర బాలికలు తరచూ బెల్లం, పల్లీలు, నువ్వులు తీసుకోవడం ద్వారా రక్తహీనతకు గురికాకుండా ఉంటారని తెలిపారు. క్లస్టర్ రిసోర్సు పర్సన్ శిరీష మాట్లాడుతూ సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా శరీరానికి కావలసిన ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు అంది ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. అనంతరం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తోట పద్మ, నిర్మల, రమణ, ఎం.లక్ష్మి, చంద్రకళ, వసంత, ఎస్ లక్ష్మి, రాజ మల్లవ్వ, బి.పద్మ, జె .రేణుక,జి.పద్మ, ఉత్తర, బి.రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మర్పడగలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**కొండపాక సెప్టెంబర్ 24 ..ప్రజా జ్యోతి..** మర్పడగ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఏకంగా పండుగ వాతావరణంలో జరుగుతున్నాయి. మూడో రోజైన బుధవారం విజయదుర్గా తల్లి గాయత్రి రూపంలో భక్తులకందరికీ దర్శనమిచ్చింది. తెల్లవారుజామునే అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి, పట్టువస్త్రాలతో, పుష్పాలతో, ఆభరణాలతో అలంకరించి దేవాలయ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. తరువాత చతుష్షష్టి ఉపచార పూజ, నవావరణ హవనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారి సేవలో పాలుపంచుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నమస్కరించి, తల్లి దయ ప్రసాదం పొందాలని ఆకాంక్షించారు. సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త స్వయంగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారి చేతులమీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ లభించి, శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఎక్కడ చూసినా అమ్మవారి నామస్మరణలతో మార్మోగింది. రాత్రి భజనలతో, భక్తి గేయాలతో, హారతులతో వాతావరణం భక్తిరసమయం అయింది.

# ప్రజలు మూఢనమ్మకాలు నమ్మవద్దు

.... ఎస్ ఐ సమత

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 24, ( ప్రజా జ్యోతి ) :** మూఢనమ్మకాలు నమ్మవద్దని, ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని మిరుదొడ్డి ఎస్ ఐ సమత అన్నారు. మంగళవారం రాత్రి మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో పోలీస్ కళాబృందం చే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. మూఢ నమ్మకాలపై, సామాజిక రుగ్మతల గురించి, సోషల్ మీడియా ప్రభావం పై, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సమత మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనదారులు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల,



సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, క్రాంతి కుమార్, దేవదాసు తోపాటు గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాగు వివరాల నమోదు తప్పనిసరి అని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి

**గజ్వేల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** జగదేవ్ పూర్ మండలం లోని ప్రతి రైతు సాగుచేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి అన్నారు. జగదేవ పూర్ మండలంలోని తీగుల్ గ్రామంలో పత్తి, వరి పంటలను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పంటల సాగు వివరాలు నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్రాప్ సర్వేలో నిమగ్నమయ్యారని చెప్పారు. సర్వే ముగియగానే ఏ ఈ ఓ లు సంబంధిత జాబితాను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలుంటే రైతులు తెలియజేయాలని సూచించారు. క్రాప్ బుకింగ్ చేయని రైతులకు కొనుగోలు ప్రయోజనాలు వర్తించవని అన్నారు. మొక్కజొన్న, పప్పు ధాన్యాలు లాంటి కోతలు పూర్తయిన



పంటలు కూడా రైతులు పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఏఈఓ సాయి ప్రసన్న వై రాంరెడ్డి , బట్టు దేవేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# పూలనే దేవతగా పూజించే గొప్ప సంప్రదాయం

-బతుకమ్మ చీరలను అందించడంలో కాంగ్రెస్ విఫలం

సిద్దిపేట, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) :ప్రపంచంలో పూలనే దేవతగా పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని మున్సిపల్ చైర్మన్ కడవేరుగు మంజుల రాజనర్సు అన్నారు . బుధవారం సిద్దిపేట పట్టణ 24వ వార్డులో మూడవ రోజు బతుకమ్మ సంబరాలు మహిళా సమైక్య భవనం వద్ద రంగరంగుల వాతావరణంలో



ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు స్వయంగా మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చి, ఆడుతూ పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా మంజుల రాజనర్సు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత కేసీఆర్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను



ప్రపంచానికి చాటేలా రాష్ట్ర పండుగగా జరుపుకున్నామని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 నుంచి ప్రతి ఏడాది మహిళలకు బతుకమ్మ చీరలను కానుకగా అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఇది మరమగ్గ నేతన్నలకు ఉపాధి కల్పించడంతో పాటు ఆడపడుచులకు ఆనందాన్ని పంచిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడంలో విఫలమైందని విమర్శించారు.వేడుకల్లో వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రతి మహిళకు వ్యక్తిగత డబ్బులతో కొనుగోలు చేసిన బతుకమ్మ చీరలను మంజుల రాజనర్సు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, వార్డు ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం


.......మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి






**తొగుట సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన బెజ్జనమైన బిక్షపతి అకాల మరణం చెందడంతో అయన తండ్రి నర్సయ్య, భార్య రేణుక లను పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యం అందించారు. అనంతరం తొగుట లో మాజీ ఎంపీటీసీ బ్రాహ్మణ యాదగిరి అకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేసి ఆయన భౌతిక కాయనికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పిట్ల వెంకటయ్య, బెజ్జనమైన బెజ్జనమైన శ్రీనివాస్, ఈదురుగాళ్ళ పర్శరాములు, పిట్ల వెంకటేష్, పులిగారి లక్ష్మణ్, రమేష్, నరేష్, గణేష్, యాదగిరి, శంకర్, స్వామి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## శ్రీ అన్నపూర్ణాదేవిగా... శ్రీ విద్యాధరి అమ్మవారు





ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీ విద్యాధరి అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ, సుప్రభాతం, గిరి ప్రదక్షిణం, అలంకారం, పంచ హారతులు, చతుషష్టూ పచార పూజ, రాజోపచార పూజలు, చండీ హోమం తదితర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ కరువు కాటకాదులు నెలకొన్న నేపథ్యంలో పరమశివుని సంతృప్తి పరచేందుకు పార్వతీదేవి శ్రీ అన్నపూర్ణగా అవతరించి మానవాళి ఆకలి తీర్చినట్లు పేర్కొన్నారు. అనంతరం ఆలయ సభ మండపంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ పోటాపోటీగా పాలభిషేకాలు







**చేర్యాల సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):**చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు మంజూరు కావడంతో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు పోటాపోటీగా పాలాభిషేకాలు నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ సెంటర్ లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద జనగామ డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. నిధులను మంజూరు చేసిన ఘనత పల్లా రాజేశ్వర్ రెడ్డి కే దక్కుతుందని బిఆర్ఎస్ పార్టీ వర్గాలు కొనియాడగా,జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృషి వల్లే నిధులు మంజూరు అయ్యాయని కాంగ్రెస్ వర్గాలు అంటున్నారు. మంజూరైన నిధులతో చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# మృతుడి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం

**గజ్వేల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి:** జగదేవ్ పూర్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బసవరాజు శివయ్య (70) అనే వృద్ధుడి కుటుంబానికి జగదేవపూర్ మండల రజక సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం రజక సంఘం నాయకులు బస్వాపూర్ గ్రామంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ రజక సంఘం నాయకులు తమ జాతి కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు



వడ్లకొండ శ్రీనివాస్ రాచకొండ సీతారాములు యాదగిరి బాల్ నరసయ్య రాచమల్ల నర్సింలు రమేష్ సత్తయ్య నారాయణ బసవరాజు నారాయణ యాదగిరి చంద్రయ్య వడ్లకొండ రవి వడ్లకొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# దుబ్బాక మున్సిపల్ అభివృదే కాంగ్రెస్ లక్ష్యం

**దుబ్బాక మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులు మంజూరు**

**సి ఎం రేవంత్ రెడ్డి ,మంత్రి వివేక్, ఇంఛార్జి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు నర్మెట యేసు రెడ్డి**



**దుబ్బాక సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నర్మెట ఏసు రెడ్డి అన్నారు. దుబ్బాక మున్సిపాలిటీకి 15 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో బుధవారం రోజున దుబ్బాక బస్టాండ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ తో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దుబ్బాక మున్సిపాలిటీ నిధులు రాక అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందన్నారు. గతంలో దుబ్బాక మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేస్తే కొంతమంది నాయకులు వాటిని వేరే నియోజకవర్గానికి తరలించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దుబ్బాక మున్సిపాలిటీకి 20 కోట్లు మంజూరు చేసి , వెంటనే ఎలక్షన్ కోడ్ వేసి దుబ్బాక అభివృద్ధిని అడ్డుకుంది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చేసి చూపిస్తా అని చెప్పిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం దుబ్బాక మున్సిపాలిటీ 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసినందుకు మున్సిపల్ ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు రమేష్ గౌడ్, లక్ష్మీ, రేకులకుంట ఆలయ డైరెక్టర్ బాస మధు, యువజన కాంగ్రెస్ నాయకులు బురాని శ్రీకాంత్, ఆకుల భరత్, ఎస్సీ సెల్ నాయకులు తునికి సురేష్, కిసాన్ మోర్చా నాయకులు మల్లుగారి రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిరేని సాయి తేజ గౌడ్, కీసర శ్రీనివాస్,స్వామి , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనతపై గర్భిణులకు అవగాహన సదస్సు

**- ఘనంగా పోషక వారోత్సవా వేడుకలు**



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి )** దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలోని మొదటి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషక వారోత్సవాలను నిర్వహించారు. కూరగాయలు, మిల్లెట్స్, పిండి వంటలు, రక్త హీనతపై గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. మంచి ఆహారమే గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అందించాలని కోరారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి రోజు కాచి చల్లార్చిన నీటిని తాగడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష్, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్ బండ విజయ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు మంజూరు చేయాలి

**.... టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్**



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 24, ( ప్రజా జ్యోతి ) :**పారిశుద్ధ్య కార్మికులకు గౌరవేతనాలను ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారని టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2025 - 26 విద్యా సంవత్సరం గాను జూన్ నెల నుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ కార్మికులు పనిచేస్తున్నప్పటికీ, ప్రభుత్వం వేతనాలు అందించడం లేదన్నారు. బతుకమ్మ, దసరా పండుగ వరకైనా వేతనాలు వస్తాయని వారు ఎంతో ఆశతో ఉన్నారన్నారు. పాఠశాలలో అత్యంత ముఖ్యమైన పనులు నిర్వహించే కార్మికులకు వెంటనే నాలుగు నెలల వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# మల్లన్న ను దర్శించుకున్న నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ ధన్వాల్



**కొమురవెల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** నిజామాబాద్ శాసనసభ్యులు సూర్యనారాయణ ధన్వాల్ బుధవారం రోజు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు, శేష వస్త్రములు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది. రాష్ట్ర ప్రజలందరూ స్వామివారి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను" అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని, మల్లికార్జున అర్చకులు విజయ్ కుమార్, ఇతర పండితులు పాల్గొన్నారు

# పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

.... ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి, సెప్టెంబర్ 24, ( ప్రజా జ్యోతి ) : పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట-భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తి నారి సశక్తి అభియాన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని డి ఎం హెచ్ ఓ ధనరాజ్ తో కలిసి బక్కి వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్వస్థనారి సశక్తి అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. గర్భిణీ స్త్రీలకు , మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని మహిళలు, కిశోర బాలికలు, గర్భిణి స్త్రీలు, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య శిబిరానికి మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి,




ఎంపీడీవో జహీరోద్దీన్, ఎంఈఓ అంజాగౌడ్, వైద్యాధికారి అదిబా కురేషి, పి. ఎ. సి. ఎస్. చైర్మెన్ కైలాస్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అరచేతిలో అమ్మవారి చిత్రం వేసిన రామకోటి రామరాజు

దుర్గాదేవి శరన్నవరాత్రుల ప్రత్యేకం

ఇలా కూడా భక్తిని చాటుకోవచ్చని నిరూపించిన భక్తుడు

**రాయపోల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** దుర్గాదేవి శరన్నవరాత్రుల పాటు అమ్మ వారిని ఎన్నో రకాలుగా కొల్చుకుంటారు. బుధవారం నాడు అరచేతిలో అమ్మ వారిని అవాలను ఉపయోగించి అరచేతిలో అమ్మ ప్రతి రూపాన్ని అత్యంత సుందరంగా కొట్టొచ్చినట్టు అమ్మ వారి ప్రతిరూపాన్ని చిత్రించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మకు ఎన్నో రూపాలు ఉన్నాయన్నారు. ఏ తీరుగా కొలిచిన ముక్తిని ప్రసాదిస్తుందన్నారు. 6అడుగుల చిత్రాలు ఎన్నో వేశానని, అరచేతిలో అమ్మ వారు వేయడం సంతోషంగా ఉందన్నారు





# కేసులో పారదర్శక పరిశోధనపై దృష్టి సారించాలి

-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట, సెప్టెంబర్ 24 , ( ప్రజాజ్యోతి):** పూర్తి పారదర్శకతతో కేసుల పరిశోధన జరగాలని, సాధ్యమైనంతవరకు టెక్నాలజీ వినియోగం పెంచాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సూచించారు. బుధవారం సిద్దిపేట డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులపై కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు . పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో 2024, 2025లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసుల పురోగతిని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, సీఐలు, ఎస్ఐలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దసరా, బతుకమ్మ పండుగల దృష్ట్యా అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఓఈ కేసులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నెలలో నమోదయ్యే కేసులలో కనీసం యాభై శాతం కేసులు ఆ నెలలోనే ఫైనల్ చేయాలని స్పష్టం చేశారు. కేసు నమోదు అయిన వెంటనే విచారణ చేపట్టి నిందితులను వెంటనే అరెస్టు చేయాలి. లాంగ్ పెండింగ్ కేసులు త్వరితగతిన డిస్పోజల్ చేయాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్లు రాత్రి సమయాల్లో నిరంతరంగా పహారా కాయాలని సూచించారు .సీసీటీఎన్ఎస్‌లో అన్ని డేటాను సమయానుకూలంగా ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏసీపీ రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, అలాగే సిద్దిపేట డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.




# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించాలి



**సిద్దిపేట , సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం తొలి శాసనసభ పదవికి రాజీనామా చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికార లాంఛనాలతో నిర్వహించాలని బీసీ సంఘ ప్రతినిధులు కలెక్టర్ కార్యాలయంలో అధికారులను కలిసి కోరారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంఘ అధ్యక్షులు డాక్టర్ సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు జోగు బిక్షపతి, జిల్లా ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, సిద్దిపేట పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బైరి మురళి, ప్రధాన కార్యదర్శి క్యాతం సాగర్, యువజన సంఘం ఉపాధ్యక్షులు మెర్గు అజయ్, బింగి సాయి, కార్యవర్గ సభ్యులు కైరం కొండ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన పల్లా



**చేర్యాల సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):** చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన పోరండ్ల కృష్ణమూర్తి అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకొని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటానని పల్లా హామీ ఇచ్చారని తెలిపారు. మృతుడు గతంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఉండి, పల్లా సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో కి చేరి పల్లా గెలుపు కోసం చాలా కష్టపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, మండల నాయకులు శనిగరం లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు కోయినేని శ్రీనివాస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతిని ఆరాధించే పండుగ 'బతుకమ్మ'



**సిద్ధిపేట , సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) :** తెలంగాణా సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని టిఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ అన్నారు . తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా సిద్దిపేట టిఎన్జీఓఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను బుధవారం సిద్దిపేట టిఎన్జీఓఎస్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను పూజించే సంప్రదాయం తెలంగాణ సొంతమన్నారు. అర్థమయ్యే రీతిలో పాటలు పాడుతూ మహిళలు బతుకమ్మ ఆడుకుంటారన్నారు . మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ లను పేర్చి పాటలు పాడుతూ చివరగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కోమాడ్ల విక్రమ్ రెడ్డి, సురేందర్,సుమన్, మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

# ప్రజల సౌకర్యార్థం పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు


–ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్

**సిద్దిపేట, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి):** దసరా బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం సిద్దిపేట పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి వచ్చినట్లు ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రధాన రహదారులు సుభాష్ రోడ్, పుష్పాంజలి ఎక్స్ రోడ్, ఓల్డ్ మార్కెట్ మాంగల్య షాపింగ్ మాల్ రోడ్లపై వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. మెయిన్ రోడ్ నుండి సుభాష్ రోడ్డుకు వాహనదారులు మోటార్ సైకిల్ పై మాత్రమే వెళ్లవచ్చు. ఆటోలు, కార్లకు అనుమతి లేదన్నారు. పుష్పాంజలి ఎక్స్ రోడ్ నుండి సుభాష్ రోడ్డుకు వచ్చే వాహనదారులు కూడా కేవలం మోటార్ సైకిళ్లతోనే రావాలని సూచించారు. మార్కెట్ నుండి మాంగల్య షాపింగ్ మాల్ వరకు రెండు చక్రాల వాహనాలకు మాత్రమే అనుమతి. నాలుగు చక్రాల వాహనాలు, ఆటోలు నిషేధమన్నారు. సంతోష్ మాత ఆలయం వైపు నుండి వచ్చే వారు కూడా మోటార్ సైకిల్ పై మాత్రమే రావాలన్నారు. బురుజు నుండి సుభాష్ రోడ్డుకు




వచ్చే మార్గంలో కూడా నాలుగు చక్రాల వాహనాలు, ఆటోలు పూర్తిగా నిషేధమన్నారు. ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం దృష్ట్యా ఈ ఆంక్షలు అమలు చేస్తున్నామన్నారు. పండుగ రోజులలో వాహనదారులు, వ్యాపారులు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.

# శరణ్య నవరాత్రి ఉత్సవాల్లో అన్నపూర్ణ దేవి దర్శనం





**దౌల్తాబాద్ సెప్టెంబర్ 24: ప్రజా జ్యోతి** శరణ్య నవరాత్రి ఉత్సవాలు మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని దుర్గ భవాని ఆలయంలో ముత్యం గారి పోచయ్య కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు .మండల వ్యాప్తంగా ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా అమ్మవారు ప్రతిరోజూ తిరక్క అవతారాల్లో దర్శనం ఇస్తూ భక్తులను కటాక్షిస్తున్నారు. అందులో భాగంగా అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అన్నపూర్ణ దేవి అన్నదాత, అక్షయపాత్ర స్వరూపిణిగా ప్రసిద్ధి చెందారు. భక్తులకు ఆకలి లేకుండా కడుపు నింపే తల్లి అన్నపూర్ణగా శాస్త్రాలు వర్ణిస్తున్నాయి. “ఆహారం అనేది అన్నదానం రూపంలో పరమ దానం” అని భావించే భారతీయ సంప్రదాయంలో అమ్మవారు అన్నపూర్ణ అవతారం విశిష్టమైనది. భక్తులు దేవిని దర్శించుకొని తమ కుటుంబంలో ఎప్పుడూ అన్నపూర్ణ కటాక్షం ఉండాలని ప్రార్థించారు. మండలంలోని అన్ని గ్రామాల భక్తులు ఈ సందర్భంలో పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకారాలతో అమ్మవారిని




ఆరాధించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మారుమ్రోగింది. మహిళలు ప్రత్యేకంగా దీపారాధన చేసి, నవరాత్రి వ్రతాలను ఆచరించారు. చిన్నపిల్లలు, యువత సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవానికి ఆకర్షణగా నిలిచారు. ఇక ముబారస్ పూర్ గ్రామంలో గత 19 ఏళ్లుగా నిరంతరాయంగా నవరాత్రి ఉత్సవాలను స్థానికులు నిర్వహించడం విశేషం. గ్రామస్తులు సమిష్టిగా ఏర్పాట్లు చేసి ప్రతీ ఏడాది అమ్మవారిని భక్తులకు వైభవంగా దర్శనం కల్పిస్తున్నారు. ఈసారి కూడా గ్రామస్థుల సహకారంతో ఉత్సవాలు మహోత్సాహంగా జరుగుతున్నాయి. అన్నపూర్ణ దేవి అవతారం ద్వారా ఆహారం విలువ, సమాజంలో దాని పంచిపెట్టే సంస్కృతి, భక్తి విశ్వాసాల ప్రాధాన్యం మరింతగా ప్రతిఫలించిందని పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు పండుగ కానుక

– సేవ చేయడంలో సంతృప్తి

– మాజీ జెడ్పిటిసి ఎంబరి రాంచంద్రం




**గజ్వేల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** అనాథ పిల్లలకు సేవ చేయడంలో సంతృప్తి కలుగుతుందని మాజీ జడ్పిటిసి రామచంద్రం పేర్కొన్నారు. బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా జగదేవపూర్ మండల పరిధిలోని అలిరాజపేటలో గల ఎస్ సీ వీ రోస్ సంస్థలో అనాథ బాలబాలికలకు బతుకమ్మ దసరా సందర్భంగా సొంత ఖర్చులతో మాజీ జెడ్పిటిసి ఎంబరి రామచంద్రం నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా సంస్థ వికాస అనాథ బాల బాలికలకు దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. అనాథ పిల్లలకు సేవ చేయడంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. పిల్లలు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుని సమస్త కు మంచి పేరు తీసుకురావడంతోపాటు సమాజ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు జడ్పిటిసి రామచంద్రం లో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీవీ సంస్థ డైరెక్టర్ అగ్నిస్, కోఆర్డినేటర్ శ్వేత, సయ్యద్, సిస్టర్స్ దీప, స్టెప్పి, శాలి, సహాయరాణి, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జనం కోసం బ్రతికిన మహనీయుడు దొడ్డి కొమురయ్య

–దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ కమిటీ గోడపత్రిక ఆవిష్కరణ



**సిద్దిపేట , సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సినిమారూపంలో తెరపైకి తీసుకురావడంలో భాగంగా, సిద్దిపేట జిల్లాలో చిత్ర నిర్మాణ కమిటీ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు సేనాపతి, జిల్లా కమిటీ చైర్మన్ సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి మంచిర్యాల వెళ్తున్న క్రమంలో సిద్దిపేట బైపాస్ రోడ్ వద్ద సేనాపతి, మురళీకృష్ణ ఆచార్యులు కలిసి గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సేనాపతి మాట్లాడుతూ జనం కోసం బ్రతికిన మహనీయుల్లో దొడ్డి కొమురయ్య ఒకరని, ఆయన జీవిత చరిత్రను సినీ రూపంలో తీసుకువస్తున్నామని దర్శకుడు సేనాపతి తెలిపారు. ప్రతి జిల్లా లో 30 మందిని సహనిర్మాతలుగా తీసుకొని, ప్రజల సహకారంతో సినిమా నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. త్వరలోనే కళాకారుల ఎంపిక, శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించి, చిత్రీకరణ అనంతరం సినిమాను విడుదల చేస్తామని చెప్పారు. జిల్లా చైర్మన్ మురళీకృష్ణ ఆచార్యులు మాట్లాడుతూ సినిమా విజయానికి జిల్లా నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల ఎల్లయ్య యాదవ్, మోజెస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 24:** ప్రజా జ్యోతి దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని మండల పరిధిలోని ముబారస్ పూర్ నవరాత్రి మండప సభ్యులు బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈనెల 26న గ్రామంలో జరగనున్న కుంకుమార్చన మహోత్సవానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు ఎమ్మెల్యేను కోరారు.ప్రతి సంవత్సరం ముబారస్ పూర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ వైభవంతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ క్రమంలో గ్రామ మహిళలు, యువతీ యువకులు, వృద్ధులు కలసికట్టుగా పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రత్యేకంగా కుంకుమార్చన మహిళల ఆధ్యాత్మికతను ప్రతిబింబించే పుణ్యకార్యమని, ఈసారి మరింత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు మండప సభ్యులు తెలిపారు.

**కార్యక్రమ విశేషాలు**

ఈ సందర్భంగా విద్యుత్ దీపాల అలంకరణలు, సాంప్రదాయ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, హరతీలు, భజనలతో మంటపం ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకోనుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం మరింత ప్రత్యేకంగా నిలవనున్నదని వారు చెప్పారు.

**ఎమ్మెల్యే స్పందన**

**ఆహ్వానం స్వీకరించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,**



"గ్రామస్తులు ఇచ్చిన ఆహ్వానం నాకు ఆనందంగా ఉంది. సాధ్యమైనంతవరకు తప్పకుండా హాజరై అమ్మవారి కృపలు పొందుతాను. ముబారస్ పూర్ గ్రామం ఆధ్యాత్మిక సంపదతో పాటు ఐక్యతకు ప్రతీక. ఇలాంటి ఉత్సవాలు గ్రామాభివృద్ధి, సామరస్యానికి దారి తీస్తాయి. నేను ఎల్లప్పుడూ గ్రామ ప్రజలతో ఉంటాను" అని తెలిపారు.

**భక్తుల పిలుపు**

మండప సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి ప్రజలను అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, భక్తులు ఆధ్యాత్మిక క్షేత్రంగా భావించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇది మాత్రం తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర నాయకులు గజవిన్కర్ శ్రీనివాస్ బి ఆర్ఎస్ నాయకులు కరణం శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ బోటుక తిరుపతి, లక్ష్మణ్, కొంగరి రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**- ఉదయం గోపూజ, సాయంత్రం మంగళహారతులతో పూజ..**

**- దేవి వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో...**

**చేర్యాల సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):**చేర్యాల పట్టణ కేంద్రంలోని దేవి వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో మూడవరోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో భాగంగా మూడో రోజు ఉదయం దుర్గామాత అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం,సాయంత్రం భక్తులు



దంపతులతో పూజ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం దుర్గమాత పూజ నిర్వహించిన అనంతరం గోపూజ నిర్వహించామని తెలిపారు.సాయంత్రం పూజలో భాగంగా మహిళలు అమ్మవారికి వివిధ రకాల మంగళహారతులతో పూజలు నిర్వహించామని తెలిపారు.పూజల అనంతరం దేవి వాసవి పరపతి సంఘం సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కోహెడలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో చండీ హోమం

**కోహెడ, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**నవరాత్రి ఉత్సవాల ఉత్సాహం భక్తి శ్రద్ధల నడుమ కోహెడ గ్రామంలోని అమ్మవారి మండపం వద్ద చండీ హోమం బుధవారం ఘనంగా నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్ఛారణలతో జరిగిన హోమంలో గ్రామ ప్రజల సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పేర్యాల రజిత రాజేశ్వర్ రావు, మందసుజాత సురేష్, కొండ రాజేశ్వరి ప్రసన్న, నారోజు సరళ రవీంద్ర చారి, చిలుముల




సంధ్యశివ, మంద స్వర్ణలత బిక్షపతి, మామిడాల నిర్మల వేణు, మోర పద్మ కేశవులు, జంటలుగా కూర్చొని హోమంలో పాల్గొన్నారు.

## అమ్మ పాలు అమృతం కంటే మిన్న ఇంచార్జ్ సూపర్వైజర్ రేణుక.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 24:** ప్రజా జ్యోతి మండల పరిధిలోని శేర్‌పల్లి గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ తల్లి పాలు శిశువుకు ఉత్తమమైన ఆహారమని, పుట్టిన బిడ్డకు ఆరు నెలలపాటు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత అనుబంధ ఆహారం ద్వారా శిశువుల ఆరోగ్యకరమైన పెరుగుదల సాధ్యమని వివరించారు.అలాగే అంగన్వాడి కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలు,తల్లులు, చిన్నపిల్లలకు అందించే పౌష్టికాహారం, విటమిన్లు, ఆరోగ్యపరమైన సలహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పోషకాహారం లోపం వల్ల కలిగే సమస్యలు, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా లభించే ప్రయోజనాలను ప్రస్తావించారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు కవిత ,ఆశా వర్కర్ లావణ్య, తోపాటు అంగన్వాడి సిబ్బంది స్థానిక మహిళలు కిషోర్ బాలికలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జగదేవపూర్ బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులుగా పనుగట్ల గణేష్ గౌడ్



**గజ్వేల్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** జగదేవపూర్ బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులుగా పనుగట్ల గణేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.బుధవారం గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి జగదేవపూర్ మండల యువ నాయకుడు పనుగట్ల గణేష్ ని యూత్ అధ్యక్షులు గా నియమించడం జరిగింది. పార్టీ బలోపేతం కోసం క్రమశిక్షణగా నడుచుకోవాలని తెలిపారు. యూత్ అధ్యక్షులు గణేష్ కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.యూత్ అధ్యక్షులు పనుగట్ల గణేష్ మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీకి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయమే ఆశయంగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ ఎంపీపీ మెరుగు బాలేశం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కొత్త కవితా శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ ఎక్బాల్, తాజా మాజీ వార్డ్ సభ్యులు కొంపల్లి మహేష్, మచ్చ గణేష్ ఫాతిమా అలీమ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గడ్డం కనకయ్య, జాంగీర్ ఇస్మాయిల్ యూత్ నాయకులు బత్తిని శీను, ప్రశాంత్, బచ్చలి భాస్కర్, భాస్కర్, వంశీ,దప్పు సాయి, బాలకృష్ణ, నాగరాజు అరుణ్ శ్రీకాంత్, ప్రశాంత్, సాయి, పులి శివ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కలిగి ఉన్న, విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు

**200 గ్రాములు గంజాయి, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**హుస్నాబాద్ సిఐ కొండ్ర శ్రీనివాస్**

**హుస్నాబాద్ సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి ):** గంజాయి కలిగి ఉన్న, విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ సీఐ హెచ్చరించారు. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం గంజాయి తాగుతూ అమ్మడానికి ప్రయత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులను సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల తోకలసి హుస్నాబాద్ పోలీసులు పట్టుకున్నారు. చుక్క అనిల్ తండ్రి మైపాల్, వయస్సు 24 సంవత్సరములు నివాసం డబుల్ బెడ్ రూమ్ హుస్నాబాద్ పట్టణం, బూర్ల రాకేష్ తండ్రి రాజేంద్రప్రసాద్, వయస్సు 24 సంవత్సరాలు నివాసం బాలాజీ నగర్ హుస్నాబాద్ పట్టణం, మదన అభినయ్ తండ్రి కరుణ వరప్రసాద్, వయస్సు 19 సంవత్సరాలు.నివాసం డబుల్ బెడ్ రూమ్ హుస్నాబాద్ పట్టణం వంశీ, నివాసం కరీంనగర్ (పరారీలో ఉన్నాడు) నిందితులుగా గుర్తించారు..నిందితుని వద్ద నుండి 200 గ్రాముల గంజాయి, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ కేసు వివరాలు తెలుపుతూ పై నిందితులు హుస్నాబాద్ పట్టణం మహ్మదాపూర్ రోడ్డులో గంజాయి సేవిస్తూ ఇతరులకు విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, సిబ్బంది తోకలిసి వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా పరారీలో ఉన్న నిందితుని వద్ద నుండి కొనుగోలు చేసుకుని వచ్చినామని తెలుపగా నిందితుల వద్ద నుండి పై వస్తువులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందన్నారు. ముగ్గురు



నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో, హొటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, స్థానిక పోలీసులకు, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447, లకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీని తగ్గింపుపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

**హైదరాబాద్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన నూతనంగా నియమించబడిన రాష్ట్ర పదాధికారులతో బుదవారం సమావేశం జరిగింది.కొత్తగా నియామకమైన ఆఫీస్ బేరర్స్‌తో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తొలిసారిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు.ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు , రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు.అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి డా. గౌతం రావు మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలపై సమీక్ష మరియు ప్రణాళిక రూపొందించడం జరిగింది.నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈఎస్ ఇలా అనేక వర్గాలకు లబ్ధి కలిగేలా జీఎస్టీని తగ్గిస్తూ చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నట్లున్ తెలిపారు. తగ్గించిన జీఎస్టీ కూడా అమలులోకి రావడం జరిగింది. దీనిపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా, అసెంబ్లీ స్థాయిల్లో వినియోగదారులను కలిసి వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా స్వదేశీ ఉద్యమంలో భాగంగా అన్ని జిల్లాల్లో, అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కూడా తీర్మానించారు.ముఖ్యంగా సెప్టెంబరు 30వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ గారి జీవన ప్రయాణంపై ప్రత్యేకంగా 'మేరా దేశ్ పహలే' కల్చరల్ కార్యక్రమం హైటెక్ సిటీలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు.ఈ నెల 30వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ హైటెక్ సిటీలో "మేరా దేశ్ పహలే" కల్చరల్ కార్యక్రమం జరుగనుంది.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

**మంచిర్యాల :** ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించడం కోసం వైద్యులు సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా భూసేకరణ కార్యక్రమానికి సంబంధించి అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి



చేయాలని చెప్పారు వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డి.ఈ. సజ్జత్ భాషా ఈ.ఈ. లక్ష్మీనారాయణ ఎ.ఈ.ఈ. అనుషఎసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.